




VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 32 | గురువారం 2 జూలై, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


## క్రిప్టోతో భారీ ఆదాయం.. గతేడాది ట్రంప్ సంపాదన రూ.11 వేల కోట్లకు పైనే..!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదాయం గతేడాది విపరీతంగా పెరిగింది. 2025లో తన క్రిప్టోకరెన్సీ వ్యాపారాల ద్వారా ట్రంప్ సుమారు 1.2 బిలియన్ డాలర్ల (రూ.11 వేల కోట్లకు పైగా) ఆదాయం పొందినట్లు తాజాగా విడుదలైన ఆర్థిక వివరాలు వెల్లడించాయి. దీంతో సాంప్రదాయ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కంటే క్రిప్టో వ్యాపారాలే ట్రంప్ -మిగతా2లో

## అయోధ్య విరాళాల దుర్వినియోగం.. ఉద్యోగాల కోసం లంచం తీసుకున్నారా..



అయోధ్యలోని రామ మందిర విరాళాల దుర్వినియోగం పై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ అంశం పై ప్రస్తుతం సమగ్ర విచారణ జరుగుతోంది. ఈ కేసులో మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా పాత్ర పై ప్రత్యేక దర్యాప్తు బృందం దృష్టి సారించింది. ఇప్పటికే అరెస్టైన నిందితులను విచారించగా అనిల్ మిశ్రా పేరు పలుమార్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. - మిగతా2లో

## రైతులకు తెలంగాణ సర్కార్ శుభవార్త.. 9 రోజుల్లో రూ.9,000 కోట్లు జమ

- రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్న సీఎం రేవంత్
- వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సూచించిన వరి వంగడాలనే పండించాలని రైతులకు విజ్ఞప్తి
- గత 30 నెలల్లో రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడి
- రైతుల సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని బీఆర్ఎస్‌కు సవాల్ విసిరిన ముఖ్యమంత్రి
- కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని రేవంత్ విమర్శ



రైతు భరోసా పథకం కింద రానున్న తొమ్మిది రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.9,000 కోట్లు జమ చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన రైతు భరోసా నిధులను విడుదల చేశారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వం సిఫార్సు చేసిన ఏడు రకాల - మిగతా2లో


## రాముడి గుడిలోనే దొంగతనమా: మోదీ, అమిత్ షాల పై జగ్గారెడ్డి ఆగ్రహం



2

- అయోధ్య రామమందిరంలో హుండీ డబ్బుల చోరీ పై జగ్గారెడ్డి ఆగ్రహం
- యూపీలో, కేంద్రంలో బీజేపీ ఉన్నా దొంగతనం జరిగిందని మండిపాటు
- ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్

## రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం



2

- పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శమన్న ముఖ్యమంత్రి
- నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు వ్యాఖ్య
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు అని ఆగ్రహం
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు చేస్తున్నారన్న సీఎం
- నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లెలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## హైటెక్ డ్రోన్ పోలీసింగ్.. గంజాయి సేవిస్తున్న వారి పై ప్రత్యేక నిఘా





జూలై 1 వార్త సాక్ష్యం

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసులు హైటెక్ డ్రోన్ పోలీసింగ్‌ను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. గంజాయి సేవించడం, మాదకద్రవ్యాల వినియోగం వంటి చట్టవి రుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. - మిగతా2లో

## కర్నూలు జీజీహెచ్ నుంచి తొలగించిన పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుంది

కర్నూలు జులై 1 వార్త సాక్ష్యం



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో (జీజీహెచ్) అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమను కొత్త కాంట్రాక్టర్ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుంచి తొలగించడంతో తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. - మిగతా2లో

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 02 జూలై, 2026

## రామడి గుడిలోనే దొంగతనమా: మోదీ, అమిత్ షాల పై జగ్గారెడ్డి ఆగ్రహం

అయోధ్య శ్రీరామ మందిరంలో భక్తులు సమర్పించిన హుండీ డబ్బుల చోరీ ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీలోనూ, కేంద్రంలోనూ బీజేపీ ప్రభుత్వమే ఉన్నా, రామాలయ ట్రస్ట్ వారి పరిధిలోనే నడుస్తున్నా ఈ దొంగతనం జరిగిందని ఆయన అన్నారు. ఈ చోరీపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇన్నేళ్లుగా రాముడి పేరును కేవలం రాజకీయాల కోసం, ఓటు బ్యాంక్ కోసమే బీజేపీ వాడుకుందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై విచారణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీల బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అన్ని మతాలను గౌరవిస్తుందని, ఈ వైఫల్యానికి గాను ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై జగ్గారెడ్డి స్పందిస్తూ... కేటీఆర్ ప్రస్తుతం ఖాళీగా ఉండి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేస్తూ పాలనలో బిజీగా ఉన్నారని చెప్పారు. కేటీఆర్ ఎన్ని విమర్శలు చేసినా రేవంత్ రెడ్డే సీఎంగా కొనసాగుతారని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## క్రిప్టోతో భారీ ఆదాయం.. గతేడాది ట్రంప్ సంపాదన రూ.11 వేల కోట్లకు పైనే..!

దీంతో సాంప్రదాయ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కంటే క్రిప్టో వ్యాపారాలే ట్రంప్ కుటుంబానికి అత్యధిక ఆదాయ వనరుగా మారినట్లు తెలుస్తోంది. 1978 నాటి ఒక చట్టం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు తమ ఆస్తులతో పాటు ఆదాయాన్ని కూడా ప్రకటించాల్సి ఉంటుంది. మంగళవారం ట్రంప్ ఆస్తులకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. ట్రంప్‌నకు చెందిన స్టార్టప్ వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ద్వారా దాదాపు 550 మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది. క్రిప్టో వ్యాపారాలతో పాటు విదేశీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, లైసెన్సింగ్ ఒప్పందాలు, ట్రంప్ బ్రాండ్ ఉత్పత్తులు, గోల్ఫ్ రిసార్టులు కూడా గణనీయమైన ఆదాయాన్ని అందించాయి . ముఖ్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఖతర్, వియత్నాం, రొమేనియా వంటి దేశాల్లోని ప్రాజెక్టుల ద్వారా కూడా ట్రంప్ కుటుంబానికి భారీ ఆదాయం సమకూరింది . కాగా, ట్రంప్ క్రిప్టో వ్యాపారాలపై ఎప్పట్నుంచో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## హైటెక్ డ్రోన్ పోలీసింగ్.. గంజాయి సేవిస్తున్న వారి పై ప్రత్యేక నిఘా

సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువకులు గుంపులుగా చేరి గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో పోలీసులు కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా అనుమానాస్పద ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. తాజాగా డ్రోన్ నిఘాలో భాగంగా ఓ ఆటోలో కూర్చుని గంజాయి సేవిస్తున్న కొందరు యువకులు పోలీసుల దృష్టికి వచ్చారు.డ్రోన్ ద్వారా అందిన ప్రత్యక్ష దృశ్యాలను పరిశీలించిన అధికారులు వెంటనే సంబంధిత పోలీసు బృందాలకు సమాచారం అందించారు. అలర్ట్ అయిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గంజాయి సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. సాధారణంగా గుర్తించడం కష్టమయ్యే ప్రాంతాల్లో కూడా డ్రోన్ గస్తీ వల్ల నిఘా సాధ్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. చెరువులు, పార్కులు, ఖాళీ ప్రదేశాలు, జన సంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తున్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించిన మల్కాజిగిరి పోలీసులు, డ్రోన్ టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగిస్తూ నేర నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేస్తున్నారు. గంజాయి విక్రయం, వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో మరిన్ని ప్రాంతాలకు డ్రోన్ నిఘాను విస్తరించే యోచనలో పోలీసులు ఉన్నారు.

## కర్నూలు జీజీహెచ్ నుంచి తొలగించిన పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది



కూటమి ప్రభుత్వ హయాంలో కర్నూలు జీజీహెచ్‌లో శానిటేషన్ పనుల కాంట్రాక్ట్‌ను పద్మావతి హాస్పిటాలిటీ ఏజెన్సీకి అప్పగించిన అనంతరం, ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమను అకస్మాత్తుగా ఉద్యోగాల నుంచి తొలగించారని కార్మికులు తెలిపారు. దీంతో తమ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ, తమకు న్యాయం చేయాలని వైయస్ జగన్‌ను కోరారు. వారి సమస్యలను ఓపికగా విన్న వైయస్ జగన్, ఉద్యోగాలు కోల్పోయిన పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వారి ఉద్యోగాల పరిరక్షణ కోసం అవసరమైన న్యాయపరమైన సహాయాన్ని పార్టీ లీగల్ సెల్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ అన్ని విధాలా తోడుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# రైతులకు తెలంగాణ సర్కార్ శుభవార్త.. 9 రోజుల్లో రూ.9,000 కోట్లు జమ

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వం సిఫార్సు చేసిన ఏడు రకాల అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను సాగు చేయాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసాకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, రైతు వేదికల వద్ద నాణ్యమైన వరి విత్తనాలను సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం గత 30 నెలల కాలంలో రైతుల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. 25.35 లక్షల మంది రైతులకు సంబంధించి రూ.20,000 కోట్ల రుణాలను మాఫీ చేశామని గుర్తుచేశారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద రూ.36,000 కోట్లు జమ చేశామని, ఇందులో తాము అధికారంలోకి రాగానే విడుదల చేసిన రూ.7,000 కోట్లు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం తాము నెలకు రూ.6,000 కోట్లు ఖర్చు చేస్తుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నెలకు రూ.2,000 కోట్లు మాత్రమే వెచ్చించిందని పోల్చి చెప్పారు. రైతు సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై, తమ రెండున్నరేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని ప్రతిపక్షానికి సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, రాష్ట్ర అప్పు రూ.8.11 లక్షల కోట్లకు చేరిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్న ఆ పార్టీ నేతల వ్యాఖ్యలను ఆయన ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రైలు విస్తరణ పనులను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అయోధ్య విరాళాల దుర్వినియోగం.. ఉద్యోగాల కోసం లంచం తీసుకున్నారా..

ఇప్పటికే అరెస్టైన నిందితులను విచారించగా అనిల్ మిశ్రా పేరు పలుమార్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. గత వారం ఆయన ట్రస్టీ పదవికి రాజీనామా చేశారు. దర్యాప్తులో వెలుగుచూసిన వివరాల ప్రకారం.. రామ మందిరంలో పనిచేస్తున్న కనీసం 125 మంది ఉద్యోగులు అనిల్ మిశ్రా సిఫార్సుతోనే నియమితులయ్యారని అధికారులు అనుమానిస్తున్నారు. ఉద్యోగాల కోసం అనిల్ మిశ్రా లంచాలు కూడా తీసుకున్నారనే ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగిస్తోంది. అంతేకాకుండా, ట్రస్టీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఆస్తులు ఎంత మేర పెరిగాయనే అంశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.ఈ కేసులో అరెస్టైన ఎనిమిది మంది నిందితుల్లో అనుకల్ప్ మిశ్రా,లవ్ కుశ్ మిశ్రా ఉన్నారు. నిధులు కాజేయడంలో వీరి పాత్ర కూడా కీలకమైనదని, వీరిద్దరూ అనిల్ మిశ్రా బంధువులని అధికారులు భావిస్తున్నారు. కాగా, నిందితులు సీసీటీవీ కెమెరాలకు చిక్కకుండా ప్రత్యేక పద్ధతిని అనుసరించి నిధులను కాజేసినట్టు విచారణలో బయటపడింది. ఒక వ్యక్తి నగదును తీసుకెళ్లే సమయంలో మిగిలినవారు అతడి చుట్టూ కెమెరాకు అడ్డుగా నిలబడేవారని అధికారులు తెలిపారు. నగదును సమీపంలోని బాత్‌రూమ్‌లో దాచిపెట్టి, అవకాశం దొరికినప్పుడల్లా బయటకు తీసుకెళ్లేవారని వెల్లడైంది. ట్రస్టు అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉండటంతో వారిని ఎవరూ తనిఖీ చేయలేదని కూడా దర్యాప్తులో తేలింది. ఇక, కౌంటింగ్ రూమ్‌కు చెందిన ఒక తాళం చెవి నిందితులలో ఒకడైన టిన్నూ యాదవ్ దగ్గరా, మరొకటి బ్యాంకు సిబ్బంది దగ్గర ఉండేది. నాలుగు విరాళాల పెట్టెలలో జమ చేసిన నగదును, 11 మంది బ్యాంకు సిబ్బంది, ఆలయ ట్రస్ట్ నుంచి మరో ముగ్గురితో సహా మొత్తం 14 మంది సభ్యుల బృందం లెక్కించేది. వీరందరి పాత్రపై ప్రస్తుతం సిట్ దర్యాప్తు సాగిస్తోంది.ఆలయంలో భద్రతా నిబంధనలు పాటించకపోవడం, సీసీటీవీ ఫుటేజీని నిర్ణీత కాలం పాటు భద్రపరచకపోవడంతో పాటు విరాళాల లెక్కింపు ప్రక్రియలో కూడా అనేక లోపాలు ఉన్నట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మరికొందరి పై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

# రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టానికి అనుగుణంగానే సుపరిపాలన అందిస్తున్నామని, ప్రజల జీవితాల్లో శాశ్వత వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారిపాలెంలో బుధవారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రజలు చూపిస్తున్న అమితమైన అభిమానం చూస్తుంటే, పడుతున్న కష్టమంతా మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అత్యంత అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని ఇచ్చిన హామీని మేము నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా తిరిగి నెల్లూరు జిల్లాలోనే విలీనం చేశాం. పరిపాలన అనేది ప్రజల అభీష్టం మేరకే సాగాలి తప్ప, పెత్తందారీ పోకడలకు ఇక్కడ తావులేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో సుస్థిరమైన మార్పు తీసుకురావాలన్నదే మా ధ్యేయం. సామాజిక బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన నిరుపేదలకు, ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులతో పాటు మొత్తం 28 కేటగిరీల లబ్ధిదారులకు పింఛను అందజేస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్లను పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,712 కోట్లు చొప్పున చెల్లిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**పొదుపు ఉద్యమానికి డ్వాక్రా మహిళలే దిక్సూచి**

గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టామని, ఎదురైన సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. కేవలం రెండేళ్లలోనే అన్ని పనులూ పూర్తి చేశామని మేము చెప్పడం లేదు, కానీ ఒక మంచి శుభారంభం చేశాం. గత అవినీతి పాలనకు స్వస్తి పలికి, రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలనను స్థాపించాం. 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను నేరుగా ప్రజల చేతుల్లోకి తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో వంటి పథకాల ద్వారా అండగా నిలుస్తున్నాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. సంపన్న వర్గాలకు చెందిన 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా 'పీ4' కార్యక్రమాన్ని రూపొందించాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షల మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు సైతం మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

**రాష్ట్రంలోనే అగ్రగామిగా నెల్లూరు జిల్లా**

"రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను కేంద్రాలుగా చేసుకుని మూడు రీజియన్లలో అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. భవిష్యత్తులో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంది. రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులతో పాటు దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ అందుబాటులోకి రానున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్లతో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కూడా భారీగా పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు ప్రారంభం కాగా, త్వరలోనే మెగా ఫర్నిచర్ పార్కును కూడా ఏర్పాటు చేయబోతున్నాం. శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతం దేశానికే గర్వకారణం. గత పాలకుల విధానాల వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు తిరిగి వస్తున్నారు. జాతీయ రహదారి కారిడార్లు, నాలుగు లైన్ల రైల్వే ట్రాక్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు మన ప్రాంతం మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి, ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ.. ఈసీకి 700 ఫిర్యాదులు

జూలై 1 వార్త సాక్ష్యం



కల్వకుంట్ల కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీ పేరుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు అందాయి. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అభ్యంతరాలను ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వ్యక్తం చేశారు. గతంలో 'తెలంగాణ రాష్ట్ర సమితి'గా ఉన్న తమ పార్టీ పేరును ఇది పోలి ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభ్యంతరాలపై కవిత పార్టీ ప్రతినిధులు ఈసీకి వివరణ ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. తెలంగాణ ఉద్యమంలో 'టీఆర్ఎస్' కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2026 ఏప్రిల్ నెలాఖరులో కవిత తన నూతన పార్టీని ప్రకటించిన సమయంలో, ఈ పేరుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అనంతరం, ఈసీఐ అభ్యంతరాల స్వీకరణకు 30 రోజుల గడువు ఇచ్చింది. జూన్ నెలలో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, సోలాపూర్‌కు చెందిన మరో సంస్థ కూడా ఇదే తరహా పేరు కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం అందిన అన్ని అభ్యంతరాలను, వాటికి లభించిన వివరణలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీల పేర్లు, గుర్తుల నిబంధనలకు అనుగుణంగా, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా చూసేందుకు సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈసీ తన తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 02 జూలై , 2026

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలి
- కాంట్రాక్టు డైలీ వేసి ఎన్  ఎం ఆర్ లకు కనీస వేతనాలు అమలు చేయాలి
- సీఐటీయూ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వి యేసు రత్నం



శ్రీశైలం జులై 1 వార్త సాక్ష్యం

శ్రీశైలం దేవస్థానంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులు 30 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాల తో నేటి వరకు పనిచేస్తున్నారు. నేటికీ కనీస వేతనాల జీవో ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదు. సుప్రీంకోర్టు ఒకే పని చేస్తున్న కార్మికులకు ఒకే జీతాలు ఇవ్వాలని తీర్పు చెప్పిన ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదు. శ్రీశైలం దేవస్థానంలో వందలాది మంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మెంటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం శ్రీశైలం మండల కార్యదర్శి ఎం చిన్న మారెన్న బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో సిఐటియు నాయకులు మాట్లాడుతూ దేవస్థానంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి పెరుగుతున్న ధరలతో పోటీపడే బ్రతకలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానంలో శానిటేషన్ కార్మికులు అనాధ శవాలు మరణించినప్పుడు తీసుకెళ్లి దహన సంస్కారాలు చేయడం కుక్కలు చనిపోయిన తీసుకెళ్లడం రోడ్లను కాలువలను శుభ్రం చేయడం నిత్యము శ్రీశైలం దేవస్థానం పరిశుభ్రత కోసం పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను పద్మావతి ఏజెన్సీలో కలపకుండా శ్రీగిరి శానిటేషన్ ఏజెన్సీని కొనసాగిస్తూ దేవస్థానం నుండి వారికి డైరెక్ట్ గా వేతనాలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టర్లు ఆదాయాల కోసం కార్మికులకు బలి చేయవద్దని అతి తక్కువ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకోవడానికి వస్తున్న కాంట్రాక్టర్లకు శ్రీశైలంలో అవకాశం లేకుండా చేయాలని అన్నారు ఎప్పటినుండో దేవస్థానం నమ్ముకుని పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ శానిటేషన్ కార్మికులకు దేవస్థానం అధికారులు అన్యాయం చేయకుండా చూడాలని ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మెంటు చేస్తామని కనీస వేతనాలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ శానిటేషన్ కార్మికులకు ఎక్కడ వేతనాలు పెంచకుండా ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు శ్రీశైలం దేవస్థానంలో కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి దేవస్థానం పరిధిలోనే వేతనాలు ఇవ్వాలని సిఐటియు నాయకులు తెలియజేశారు ప్రభుత్వాలు కార్మికులపై చిన్నచూపు చూస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఘాటుగా హెచ్చరించారు.

## చిలకలూరిపేటలో పింఛన్ పథకం పారదర్శకంగా జరుగుతోంది

- మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్
- చిలకలూరిపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లరావు



విజయవాడ జులై 1 వార్త సాక్ష్యం

గుంటూరు జిల్లా, చిలకలూరిపేట పట్టణంలోని 11వ, 29వ, వార్డుల్లో స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు తో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ బుధవారం హాజరయ్యారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో పింఛన్ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు నేరుగా చేరుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా కామ్రేడ్ యాలూరి స్వామిరెడ్డి 113వ జయంతి సిపిఐ

- శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగ సంఘం మాజీ జిల్లా కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు



నందికొట్కూరు జూలై 1 వార్త సాక్ష్యం

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉద్యమ నిర్మాణంలో విశేష కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, రైతాంగ ఉద్యమ నాయకుడు, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ యాలూరి స్వామిరెడ్డి 113వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన జీవితం, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని బుధవారం వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగ సంఘం మాజీ జిల్లా కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ, కామ్రేడ్ యాలూరి స్వామిరెడ్డి జీవితమంతా పేదలు, రైతులు, కార్మికులు, కూలీల హక్కుల సాధనకే అంకితమైందని పేర్కొన్నారు. 1913 జూలై 1న నందికొట్కూరు ప్రాంతంలోని కృష్ణాపురం గ్రామంలో జన్మించిన యాలూరి స్వామిరెడ్డి విద్యార్థి దశ నుంచే జాతీయోద్యమం, స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం, వ్యక్తిగత సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని అనేకసార్లు జైలు శిక్షలు అనుభవించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం, రైతాంగ ఉద్యమాలు, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన స్వామిరెడ్డి, కర్నూలు జిల్లాలో సిపిఐ పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారని కొనియాడారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని పేర్కొన్నారు. 1952లో జరిగిన నందికొట్కూరు తొలి శాసనసభ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిగా విజయం సాధించి ప్రజల తరపున శాసనసభలో గళం వినిపించారని, అనంతరం జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర నాయకుడిగా పార్టీ బలోపేతానికి సేవలందించారని తెలిపారు. ప్రజా ఉద్యమాల ద్వారా పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహోన్నత నాయకుడిగా యాలూరి స్వామిరెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను, త్యాగాలను, ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో జనవిజ్ఞాన వేదిక తాలూకా కన్వీనర్ గాబ్రీయల్,ఏఐటీయూసీ నాయకులు సుంకన్న, రాముడు వాసవి శ్రీనివాసులు, పఠాన్ మౌలాలి, మరియు విద్యార్థులు అధికాసంఖ్యలో పాల్గొన్నారు

# పేద రోగులకు ఉచిత వైద్యం అదృష్టంగా భావిద్దాం





- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల జులై 1 వార్త సాక్ష్యం

నంద్యాల వైద్యుల ఉచిత వైద్య సేవలు అభినందనీయమని, పేద రోగులకు ఉచిత వైద్యం అందించడం అదృష్టంగా భావిద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ప్రథమ ఈఎన్టీ వైద్యులు దివంగత డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఎ సహకారంతో తిరుమల పునీత్ ఈ ఎన్ టి, స్కిన్ ఆసుపత్రి నిర్వహణలో, రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు పి 4 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత చెవి, ముక్కు గొంతు, చర్మ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు ప్రతి నెల ఒక రోజు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, దివ్యాంగులకు, దేశ రక్షణలో పనిచేస్తున్న త్రివిధ దళాల ఉద్యోగుల కుటుంబాలకు ఉచిత ఓ పి డి సేవలు అందిస్తూ రాష్ట్రంలోని వైద్యులకు ఆదర్శప్రాయంగా నిలిచారని అభినందించారు.ఈ సందర్భంగా తిరుమల పునీత్ ఈఎన్టి స్కిన్ ఆసుపత్రి తరపున డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ భార్గవర్ధన రెడ్డి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ విజయబాబు, నంద్యాల మహిళా వైద్యుల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, వెలాసిటీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి. విశ్వనాథ్ రెడ్డి లకు వైద్యుల దినోత్సవ పురస్కారాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిచే సత్కరించారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యురాలైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యులు ఘనంగా సత్కరించారు. విజయవంతమైన వైద్య శిబిరం ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనిల్ కుమార్,ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరిత దాదాపు 300 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా లక్ష రూపాయలు విలువచేసే మందులు పంపిణీ చేశారు. 70 మందికి అవసరమైన వినికిడి పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, డాక్టర్, జి. రవికృష్ణ, రోటరీ మాజీ గవర్నర్ కల్లూరి రామలింగారెడ్డి, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద, డాక్టర్ లలిత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల నియోజకవర్గ నిరుపేదలకు ఆపద్బాంధవుడుల ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

- నవజాత శిశువు చికిత్సకు ఎల్ ఓ సి ద్వారా రూ. 3,01,192/- లు మంజూరు
- ఆపత్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే బుడ్డా





ఆత్మకూరు జులై 1 వార్త సాక్ష్యం

కళ్లు కూడా తెరవని ఆ పసికందుకి లోకమేంటో తెలియదు. అమ్మ ఒడిలోని వెచ్చదనాన్ని పూర్తిగా ఆస్వాదించక ముందే, ఆ చిన్నారి ప్రాణం ఊపిరి కోసం కొట్టుమిట్టాడింది. ఆత్మకూరు మండల పరిధిలోని నల్లకాలువ గ్రామానికి చెందిన అమరం మనీషా అనే నిరుపేద మహిళకు పుట్టిన నవజాత శిశువు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఈ లోకంలోకి అడుగుపెట్టింది. పుట్టుకతోనే తక్కువ బరువు..దానికి తోడు గుండె, ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో ఆ పసిగుడ్డు శ్వాస తీసుకోవడానికే నరకయాతన అనుభవించింది. నరసరావుపేటలోని లైఫ్ లైన్ హాస్పిటల్ లో కన్నబిడ్డ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది, మెరుగైన చికిత్స కోసం రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబానికి ఏం చేయాలో పాలుపోలేదు. రూపాయి కూడబెట్టే స్తోమత లేక, కళ్లముందే బిడ్డ ప్రాణం విలవిలలాడుతుంటే ఆ తల్లి గుండె పగిలిపోయింది.

**ఆపద్బాంధవుడిగా నిలిచిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**

ఆ కటిక చీకట్లో వారికి ఆశాకిరణంలా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అండగా నిలిచారు, తమ బిడ్డను బతికించాలంటూ ఆ కుటుంబం తల్లడిల్లుతూ ఆయన్ను ఆశ్రయించగా.. ఆ తల్లి కడుపు కోతను, పసికందు పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి క్షణం కూడా ఆలస్యం చేయకుండా తక్షణమే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసరంగా వైద్య సహాయం అందేలా చొరవ తీసుకున్నారు. అధికారులతో మాట్లాడి, యుద్ధప్రాతిపదికన ప్రక్రియను పూర్తి చేయించి, శిశువు వైద్య చికిత్స నిమిత్తం ఏకంగా రూ. 3,01,192/- ల ఆర్థిక సహాయాన్ని ఎల్ ఓ సి ద్వారా మంజూరు చేయించారు.

**కృతజ్ఞతాభావంతో కన్నీటి పర్యంతమైన కుటుంబం:**

ఈ ఆర్థిక సాయం అందడంతో ఆ పసికందుకు మెరుగైన వైద్యం అందుతోంది. డబ్బు లేక వైద్యం ఆగిపోతుందనే భయం నుండి ఆ తల్లిదండ్రులు బయటపడ్డారు. తమ బిడ్డకు పునర్జన్మ ప్రసాదించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేవుడిలా వచ్చి ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆ కుటుంబ సభ్యులు చేతులు జోడించి, కన్నీటితో కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# పట్టణంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న వైసిపి నాయకులు**

ఆత్మకూరు జులై 1 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్‌లో వైయస్సార్ విగ్రహం వద్ద రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి మోమిన్ మునీర్ భాష ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వైసిపి మైనార్టీ సీనియర్ నాయకులు మోమిన్ మునీర్ భాష మాట్లాడుతూ ప్రజాసేవలో తమదైన ముద్ర వేసి శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేసి పదవులు ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజల కోసం శ్రమిస్తున్న గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అని ఇటువంటి వ్యక్తి మాకు నాయకుడుగా ఉండడం చాలా గర్వ కారణమని కొనియాడారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనిఆ దేవుని ప్రార్థించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు రైతు భరోసా కమిటీ మాజీ చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషా, మోమిన్ నజీముద్దీన్, టైగర్ బాబు, మారుసగారి ముర్తుజ, మమ్మనీ ఇబ్రహీం,



ముసలమడుగు నబిసా,మోమిన్ ఇస్సు, కోవ ఖాదర్, రాజమద్ గారి ఇబ్రహీం,రహమాతఖాన్, వైయస్సార్ భాష, ముసలముడు మాబు, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, ఉప్పు సత్తార్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేస్తాం







**- కరివేన గ్రామంలో 60 లక్షలతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం**
**- ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఆశయం**
**- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

ఆత్మకూరు జులై 1 వార్త సాక్ష్యం

అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు అమలు చేసేందుకు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుంటుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించిన 60 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్ల ను ప్రారంభించారు అనంతరం ఇంటింటికి తిరుగుతూ వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా కోట్లాది రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు అభివృద్ధి పనులు చేపట్టిన నియోజకవర్గంలోనే మొదటి గ్రామం కరివేన గ్రామం అని తెలియజేశారు గ్రామ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కూటమి అధికారులు పనిచేస్తున్నారని వివరించారు గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజల నుంచి వస్తున్న సమస్యల్ని వింటూ ఆ సమస్యల పరిష్కారాన్ని త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు ముందుండాలని సూచించారు వీరి వెంట ఆత్మకూరు మండల తాసిల్దార్ రత్న రాధిక మండల అభివృద్ధి శాఖ అధికారి నాగేంద్రుడు మండలం మాజీ ఎంపీపీ నల్ల కాలువ తిరుపాలమ్మ తో పాటు తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, కొండలరావు, రవి నాయక్, దినకర్ రావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్మెంటు 7 వేలకోట్ల బకాయిలను విడుదల చేయాలి

**- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్**
**- హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 ఇవ్వాలి**
**- విద్యార్థులకు నష్టం చేసే ఎఫ్ ఆర్ ఎస్ ను వెంటనే రద్దు చేయాలి**

ఆత్మకూరు జులై 1 వార్త సాక్ష్యం

రాష్ట్రంలోని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 7000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని. హాస్టల్ విద్యార్థులకు నెలకు మిస్ ఛార్జీలు 3000 ఇవ్వాలని. విద్యార్థులకు నష్టం కలిగించే ఎఫ్ ఆర్ ఎస్ ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర పిలుపు మేరకు నంద్యాల కలెక్టర్ కార్యాల వద్ద ధర్నా కార్యక్రమం ఈనెల 6వ తేదీ నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ ఆత్మకూరు మండల అధ్యక్షులు కే సాయి అన్నారు బుధవారం పట్టణంలోని స్థానిక డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు చలో కలెక్టరేట్ వాల్ పోస్టర్ను విడుదల చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ గత మూడు నాలుగు ఏళ్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండటం వల్ల డిగ్రీ విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోలేక విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని అన్నారు. ఒకవైపు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యను బలోపేతం చేస్తున్నామని చెప్పి మాటలకే పరిమితం అయ్యారు తప్ప విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా ఇతర శాఖ సమస్యలు పట్టించుకోని విద్యను గాలికి వదిలేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు కావస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని వారు తెలిపారు అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు నష్టం కలిగించే ఎఫ్ఆర్ఎస్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు




అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి కాస్మోటిక్ చార్జీలు మిస్ చార్జీలు విడుదల చేసి నెలకు 3000 ఇవ్వాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ 7000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని అన్నారు విద్యారంగా సమస్యలు పరిష్కారానికై ఈనెల 6వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ విద్య రంగ సమస్యల పరిష్కారానికే విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అందరు కూడా సహకరించి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఎస్ఎఫ్ఐ నాయకులు అక్మల్ వెంకట్ గుర్రప్ప శివలింగస్వామి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్యాల గ్రామంలో అంగనవాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

కొత్తపల్లి జులై 1 వార్త సాక్ష్యం



మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో అంగనవాడీ కేంద్రాన్ని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగనవాడీ కేంద్రంలో ఆహార నాణ్యత, పరి శుభ్రత, స్టాక్ రిజిస్టర్ ఎంట్రీలను పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం, పరిశుభ్రత మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సిబ్బందిని ఆదేశించారు. అనంతరం: గ్రామంలో పర్యటిస్తూ ప్రజల ఫిర్యాదుల మేరకు డ్రైనేజీ సమస్యలు మంచినీటి సమస్యలు పై గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది ఎమ్మెల్యే తక్షణమే స్పందిస్తూ డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పరిష్కారం చేపడుతానని ప్రజలకు హామీ ఇచ్చారు మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతామని అన్నారు గ్రామ ప్రజలకు వర్షాకాలంలో డ్రైనేజీ కాలువలు సిసి రోడ్లు మంచినీటి సౌకర్యాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని గ్రామ ప్రజలకు సమస్యలపై స్పందిస్తూ భరోసా కల్పించారు తక్షణమే గ్రామంలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు వీరి వెంట తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కొత్తపల్లి మండల తాసిల్దారు ఉమారాణి గ్రామ నాయకులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు నియోజకవర్గ పేద ప్రజల సేవలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**- దుద్యాల గ్రామంలో "ఎన్టీఆర్ భరోసా" పింఛన్ల పంపిణీ**
**- కొత్తపల్లి మండల అభివృద్ధికి కృషి**



కొత్తపల్లి జూలై 1 వార్త సాక్ష్యం

మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ. కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య కూటమి నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు గ్రామంలో ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ పింఛన్లను అందజేశారు అలాగే కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని వారికి వివరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా దుద్యాల గ్రామానికి చెందిన గౌరు రత్నమ్మ గారికి, రూ.71922/- పేరుమాల జానయ్య గారికి రూ.35000/- మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండలం కన్వీనర్ లింగస్వామి గౌడ్, మల్లారెడ్డి, రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ నారపరెడ్డి, నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల అభివృద్ధి సహకార సంఘాల లక్ష్యం

**- రైతులకు రుణాలు సబ్సిడీ ఎరువులు అందించే దిశగా సహకార సంఘాల బలోపేతం**
**- సహకార సంఘాల వారోత్సవం విజయవంతం**
**- నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



నందికొట్కూరు జులై 1 వార్త సాక్ష్యం

పట్టణంలోని సహకార సంఘం కార్యాలయంలో సహకార వారోత్సవాల భాగంగా నందికొట్కూరు సహకార సంఘం అధ్యక్షుడు .మూర్తి జావలి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు ముందుగా సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ: రైతుల అభివృద్ధే సహకార సంఘాల లక్ష్యమని, సహకార వ్యవస్థ బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు. నందికొట్కూరు పరిధిలో దాదాపు 11 సహకార సంఘాలు ఉన్నాయన్నారు. సంఘం ద్వారా రైతులకు అర్హతను బట్టి రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు సేవలు పారదర్శకంగా అందజేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా వ్యవసాయం, పాడి పరిశ్రమ, మహిళా సాధికారత మరియు సూక్ష్మ పరిశ్రమల్లో సహకార సంఘాల ద్వారా తక్కువ వడ్డీ రుణాలను ప్రజలకు అవగాహన కల్పించాలని కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సొసైటీ చైర్మన్లు, అగ్రికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దుద్యాల గ్రామంలో రైతులకు సమృద్ధిగా యూరియా, డిఏపి, ఎరువులు పంపిణీ

**- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

కొత్తపల్లి జులై 1 వార్త సాక్ష్యం



కొత్తపల్లి మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా, డిఏపి, ఎరువులను రైతులకు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య బుధవారం పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కొత్తపల్లి మండలం పరిధిలో అన్ని గ్రామాల రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తామని వెల్లడించారు రైతులకు పంట పొలాలకు డీఏపీ అనేది నత్రజని మరియు భాస్వరం రెండింటినీ కలిగి ఉన్న ఒక సంక్లిష్ట ఎరువు. ఇది మొక్కల పెరుగుదలకు వేర్ల అభివృద్ధికి సహాయపడుతుంది పేర్కొన్నారు. రైతులు ఈ క్రాఫ్ తప్పనిసరిగా చేయించుకొని రైతుల సంక్షేమానికి, అండగా ఉంటుందని ఉన్నారు రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ నారపరెడ్డి, మల్లారెడ్డి, రఫీ, రైతులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 02 జూలై , 2026

# అన్నదాతలకు అండగా ఉంటాం

-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-సీతగొంది రైతు వేదికలో వైభవంగా రైతు భరోసాసదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



జులై 1 వార్త సాక్ష్యం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని సీతగొంది గ్రామం రైతు వేదికలో 'రైతు భరోసా సదస్సు'పథకం మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పథకం ప్రారంభోత్సవాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ...తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గత పాలనలో రైతులు ఎదుర్కొన్న కష్టాలను దూరం చేస్తూ,సాగును పండుగలా మార్చడానికే ఈ 'రైతు భరోసా' పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద రైతుకూ,కౌలు రైతుకూ ఎక్కడా ఎలాంటి వివక్ష లేకుండా, దళారీల ప్రమేయం లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకే పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రైతులకు రుణవిముక్తి కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు.కేవలం పెట్టుబడి సాయం అందించడమే కాకుండా, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేలా అధికార యంత్రాంగాన్ని అలర్ట్ చేశామని చెప్పారు. రైతులు అధైర్యపడొద్దని, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు వెన్నుదన్నుగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ...రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు.సాగు పెట్టుబడి కోసం అన్నదాతలు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతోనే, సరైన సమయానికి ఈ ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.సీతగొంది గ్రామ రైతు వేదికలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. పారదర్శకంగా లబ్ధి చేకూర్చేలా,అర్హులైన ప్రతి రైతుకూ 'రైతు భరోసా' పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంప్రదాయ పద్ధతుల్లోనే కాకుండా ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేసి లాభాలు గడించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు పత్తి విత్తనాల బ్యాగ్ లను కలెక్టర్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసీల్దార్ కవిత రెడ్డి, సర్పంచ్ అనసూయ, మండల వ్యవసాయ,ఉద్యానవన, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది రైతులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.ద

# నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్యను పరామర్శించిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



నందికొట్కూరు జులై 1 వార్త సాక్ష్యం

నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి మాజీ ఎమ్మెల్యే ఎక్కల దేవి ఐజయ్యను బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కర్నూలు లో మాజీ ఎమ్మెల్యేను పరామర్శించారు ముందుగా మాజీ ఎమ్మెల్యే ఐజయ తో అనారోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు త్వరగా అనారోగ్యంతో కోలుకొని నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలను మళ్లీ అందించాలని తెలిపారు అనారోగ్యంతో బాధపడుతున్న ఐజయ్య సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే హాయంలో ఐజయ్య చేసిన అభివృద్ధి పనులు సంక్షేమంపై ప్రత్యేకంగా చర్చించుకున్నారు రాష్ట్రంలో రాబోయే వైసీపీ పాలనలో నందికొట్కూరు నియోజకవర్గం ప్రజలకు మళ్లీ వైసీపీ పరిపాలన తో నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేస్తున్నారని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తెలిపారు.

# ఆత్మకూరు పట్టణంలో యమ్మని వారి పెళ్లి సందడిలో పలువురు ప్రముఖులు







– అంగరంగ వైభవంగా పెళ్లి వేడుకలు

– నూతన వధూ వరులను ఆశీర్వదించినశ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

– ఆర్డబ్ల్యుఎస్ శాఖ డీఈ రమేష్ బాబు, నివాసంలో పెళ్లి వేడుకలు

ఆత్మకూరు జులై 1 వార్త సాక్ష్యం

ఆత్మకూరు పట్టణంలో ఇందిరానగర్ కాలనీలో బుధవారం యమ్మని కుటుంబం లో జరిగిన వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు ఆర్డబ్ల్యూఎస్ శాఖలో డిఈగా ఎదురు నిర్వహిస్తున్న రమేష్ బాబు, పద్మ దంపతుల కుమారుడు డాక్టర్ త్రినాథ్ దిలీప్ కుమార్, డాక్టర్ శ్రావణి నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు నంద్యాల సి ఎస్ ఐ డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్న కుమార్, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందికొట్కూరు నియోజకవర్గ పరిశీలకుడు బుడ్డా శేషారెడ్డి హాజరయ్యారు ముందుగా యమ్మని వారి కుటుంబంలో జరిగిన పెళ్లి సందడిలో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలోని పలు శాఖల అధికారులు హాజరయ్యారు పట్టణంలోని ఇందిరా నగర్ సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి యమ్మని వారి పెళ్లి సందడిని అంగరంగ వైభవంగా నిర్వహించారు నూతన వధూవరులను ఆశీర్వదిం చేందుకు పలువురు ప్రముఖులు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కాంగ్రెస్‌లోకి చేరికల జోరు..

-ఆరేకోడు నుంచి అధికార పార్టీలోకి బీఆర్ఎస్, సీపీఎం ముఖ్య నేతలు..

-కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి..

ధర్మఘంట జూలై 1 ఖమ్మం




ఖమ్మం :మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో ఆరేకోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీపీఎం ముఖ్య నేత పేరెల్లి మధు, బీఆర్ఎస్ ముఖ్య నేత ఎనిగండ్ల రాంబాబు తమ అనుచరులతో కలిసి అధికార పార్టీ బాట పట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుం బూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులకు కాంగ్రె స్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలివేరు బాబు, గునిగంటి రమేష్, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి సురేష్, కుసుమ రాజ, అరేంపుల రామారావు, మహిళా నాయకురాళ్లు గన్నోజు గోవిందమ్మ, అరేంపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

-బీ.ఎల్.వో.ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

జులై 1 వార్త సాక్ష్యం



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. కోరుట్ల పట్టణం కేంద్రంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ హకీమ్,సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని పర్యటన





-రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్, ఎస్పీ ఘన స్వాగతం

జులై 1 వార్త సాక్ష్యం

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమెకు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా కలెక్టర్, ఎస్పీతో సమావేశమయ్యారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటేన్సివ్ రివిజన్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఓటరు జాబితాల నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే దిశగా చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరు, బూత్ స్థాయి అధికారుల పనితీరు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియల గురించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో తీసుకుంటున్న పరిపాలనా చర్యలను కూడా కలెక్టర్ వివరించారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# పెండల్‌వాడలో నూతన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా





-హనుమాన్ ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

జులై 1 వార్త సాక్ష్యం

మీసేవ కేంద్రం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. భోరాజ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై,రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా, వేగంగా అందాలనే ఉద్దేశంతోనే ఈ నూతన మీసేవ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.వివిధ రకాల ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల దరఖాస్తుల కోసం గ్రామస్తులు దూర ప్రాంతాలకు వెళ్లే పనిలేకుండా,ఈ కేంద్రం ద్వారా స్థానికంగానే సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. కేంద్ర నిర్వాహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. గ్రామంలోనే ఈ సేవలు అందుబాటు లోకి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని దర్శించు కున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రూ, తహసీల్దార్ బాబు సింగ్, మీసేవ పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఈడీఎం రవి, కేంద్ర నిర్వాహకురాలు గుమ్మడి ఆయేషా,సర్పంచ్ లాస్మన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతాం





-రైతుల నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి నగదు జమ చేశాం
-మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించాం
-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

జులై 1 వార్త సాక్ష్యం

రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండగలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి రైతు భరోసా లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి హాజరై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్, వాకాటి శ్రీహరి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని రైతు వేదికల ద్వారా జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలో వ్యవసాయం అంటే పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ లో భాగంగా 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 677 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల రైతు భరోసా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ప్రస్తుతం 9 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొత్తంగా 36 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కొరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల కోట్ల రూపాయల బోనస్,2 వేల కోట్ల రూపాయలతో పనిముట్లు, రైతు భీమా పథకం కొరకు 3 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతుల వద్ద నుండి 2 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 80 వేల కోట్ల రూపాయలు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 1 లక్ష 75 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగం కోసం ఖర్చు చేయడం జరిగిందని, సరాసరి ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నష్టాలలో ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను 1 వేయి కోట్ల లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, సింగరేణి, విద్యుత్, ఆర్థిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందని, రెవెన్యూ శాఖలో భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయలు ఆర్ టి సి సంస్థకు చెల్లించామని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నడిపించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, హైదరాబాద్ లోని ఐ.టి. సంస్థల మధ్య 1 వేయి కోట్ల రూపాయల భూమిని ఇందిరా మహిళ భవన్ కు కేటాయించి స్వయం సహాయక సంఘాల ద్వారా 150 షాపులు ఏర్పాటు చేసి నిర్వహణకు అవకాశం కల్పించడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపు 8 వేల స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఒకేసారి సమావేశం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా గ్రూప్ 1 నిర్వహించి 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని, గ్రూప్ 2 లో 1 వేయి 100 మంది, అన్ని ప్రభుత్వ శాఖలలో దాదాపు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సంవత్సరం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి కాలానుగుణంగా దిగుబడి వచ్చే పంట సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో నదు స్సుద్ధి ప్రజా ప్రభుత్వమని, ప్రతి రంగానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుం టుందని తెలిపారు.జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ:: డి.పి.ఆర్.ఓ. వంగరి శ్రీధర్

-అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో దుష్ప్రచారం,ఫేక్ వార్తలు ప్రచారం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు
-జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం

జులై 1 వార్త సాక్ష్యం



జిల్లాలో అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడునని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్ తెలిపారు. జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు రి అప్లై చేసేవారు మరియు నూతనంగా అప్లై చేసేవారు జూలై ఐదవ తేది లోపు ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకోగలరని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని ఈ తేదీ లోగా చేసుకున్న దరఖాస్తులను త్వరలో జరగబోవు మూడవ కమిటీ సమావేశం నిర్వహించి నూతన 2026-28 సంవత్సరం నకు కార్డులు జారీ చేయబడునని కమిటీ తీర్మాని ంచింది. 2022-24 సంవత్సరం నకు జారీ చేసిన అక్రిడేషన్ కార్డులు 22, జూలై, 2026 తేదీ వరకు పొడిగిస్తూ కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మరియు ఈ నూతన అక్రిడిటేషన్ అప్లికేషన్ లు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో కొంతమంది తప్పుడు సమాచారం ,ఫేక్ వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం గమనించడం జరిగిందని. ఇకముందు ఈ విధంగా ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు చట్టపరంగా తీసుకోనవడునని పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి

జులై 1 వార్త సాక్ష్యం



అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు. బీఎల్‌వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు. అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## సిరికొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

జులై 1 వార్త సాక్ష్యం



ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలనీ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సూచించారు.ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలనీ,నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలన్నారు. నిజామా బాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిరికొండ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ కు పోలీస్ అధికారులు , సిబ్బంది గౌరవ వందనం అందించారు అనంతరం, మొక్క నాటడం జరిగింది తదుపరి స్టేషన్‌లోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మొదటగా స్టేషన్‌లో సిబ్బందికి అందుబాటులో ఉన్న కిట్ ఆర్టికల్స్ , భద్రతా పరికరాలు , ఆయుధాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, ఫిర్యాదుల నమోదు విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి , వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు.తదుపరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న అన్ని రకాల రికార్డులను పరిశీలించిన కమిషనర్ , కేసుల నమోదు , పెండింగ్ కేసుల దర్యాప్తు , బీట్ డ్యూటీ వ్యవస్థ , రౌడీషీటర్లు మరియు నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే స్టేషన్‌లో అమలవుతున్న “5 ఎస్ విధానం” అమలు తీరును సమీక్షించి , ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం కోసం వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని స్పందించాలని తెలిపారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల డిజిటల్ నిర్వహణ , సిబ్బంది హాజరు , డ్యూటీ విధానాలు తదితర అంశాలపై కూడా పోలీస్ కమిషనర్ గారు ఆరా తీశారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో , పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రధానంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో గల విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి ప్రాంతాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. సిరికొండ పోలీస్ స్టేషన్ సరిహద్దులో ఉన్నటువంటి జగిత్యాల , సిరిసిల్ల , కామారెడ్డి ప్రధాన రహదారులపై నిఘా పటిష్టపరిచాలని అన్నారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి , చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.డ్రగ్స్ నియంత్రణ కోసము యువతను ఎల్లప్పుడూ చైతన్యవంతులను చేయాలని మరియు అన్ని గ్రామాలలో డ్రగ్స్ వాడకం నిషేధము అని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24*7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.

# బిజినెస్

## జీఎస్టీ వసూళ్లలో తెలుగు రాష్ట్రాల జోరు

### జూన్ నెల నివేదిక విడుదల చేసిన కేంద్రం




**న్యూఢిల్లీ, జులై 1:** జీఎస్టీ వసూళ్లలో రెండు తెలుగు రాష్ట్రాలు దూసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా జూన్ నెలకు సంబంధించిన స్థూల, నికర జీఎస్టీ వసూళ్ల వివరాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జూన్ నెలలో తెలంగాణలో రూ.5,050 కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రం 11 శాతం వృద్ధి సాధించింది. జీఎస్టీ సెటిల్‌మెంట్ అనంతరం టీజీకి ఎస్జీఎస్టీ(రా+తూ) కింద రూ. 3,994 కోట్ల ఆదాయం లభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం(ఏప్రిల్-జూన్)లో మొత్తంగా తెలంగాణ 10.2 శాతం జీఎస్టీ వృద్ధి రేటు సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో జూన్ నెలలో రూ.3,548 కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రం 5 శాతం వృద్ధి సాధించింది. జీఎస్టీ సెటిల్‌మెంట్ అనంతరం రాష్ట్రానికి పోస్ట్-సెటిల్‌మెంట్ ఎస్జీఎస్టీ(రా+తూ) కింద రూ.3,144 కోట్ల ఆదాయం లభించింది. ఏపీకి జీఎస్టీ సెటిల్‌మెంట్ కలిసివచ్చింది. దీని ద్వారా పోస్ట్-సెటిల్‌మెంట్ ఆదాయంలో రాష్ట్రం 21 శాతం వృద్ధి సాధించింది. ప్రస్తుతం జూన్ వరకు ముగిసిన మొదటి త్రైమాసికంలో ఏపీ మొత్తం జీఎస్టీ వృద్ధి రేటు 5.2 శాతంగా నమోదైంది. దేశవ్యాప్తంగా జూన్ నెలలో మొత్తం గ్రాస్ జీఎస్టీ వసూళ్లు రూ. 1,94,812 కోట్లుగా నమోదు అయ్యింది. గత ఏడాది కంటే 13.9 శాతం వృద్ధి నమోదైంది.

## అధునాతన ఫీచర్లతో సరికొత్తగా కియా సెల్టోస్.. ధర, ఫీచర్లివే



కియా ఇండియా తన ప్రముఖ ఎస్‌యూవీ సెల్టోస్ శ్రేణిని విస్తరిస్తూ కొత్త GTX (O), X-Line (O) టాప్ వేరియంట్లను భారత మార్కెట్లో విడుదల చేసింది. వీటి ప్రారంభ ధర రూ.21.56 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. కొత్త వేరియంట్లతో సెల్టోస్‌లో ADAS F+ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో మొత్తం 28 అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ ఫీచర్లు ఉన్నాయి. జంక్షన్ క్రాసింగ్ కొలిజన్ అవాయిడెన్స్, లేన్ చేంజ్ కొలిజన్ అలర్ట్స్, హైవే డ్రైవింగ్ అసిస్ట్, ఎవాసివ్ స్టీరింగ్ అసిస్ట్ వంటి భద్రతా ఫీచర్లు ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా హెడ్-అప్ డిస్‌ప్లే, డిజిటల్ కీ, స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఫ్రంట్-రియర్ డ్యాష్‌క్యామ్‌లు, కియా కనెక్ట్ 2.0తో 85కుపైగా కనెక్టెడ్ ఫీచర్లు, రేన్ సెన్సింగ్ వైపర్లు వంటి ప్రీమియం ఫీచర్లను కూడా కంపెనీ అందించింది. భారత్‌లో సెల్టోస్ 1.5 లీటర్ పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్, 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో లభిస్తోంది. ఈ ఎస్‌యూవీ హ్యుందాయ్ క్రెటా, మారుతీ గ్రాండ్ విటారా, టయోటా అర్బన్ క్రూజర్ హైరైడర్, హోండా ఎలివేట్ వంటి మోడళ్లకు పోటీగా ఉంది.

## ‘వొడాఫోన్ ఐడియా’ నుంచి రెండు సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్లు



టెలికాం రంగంలో పోటీని మరింత పెంచుతూ ప్రముఖ సంస్థ ‘వొడాఫోన్ ఐడియా’ తన వినియోగదారుల కోసం రెండు సరికొత్త ధమాకా ప్రీపెయిడ్ ప్లాన్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా డేటా ఎక్కువగా వాడే 4జీ, 5జీ యూజర్లను టార్గెట్ చేస్తూ రూ. 4600 ధరతో ఒక భారీ వార్షిక ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం దేశంలోని కొన్ని ఎంపిక చేసిన సర్కిళ్లలోనే అందుబాటులోకి వచ్చిన ఈ ప్లాన్, త్వరలోనే దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులందరికీ అందు బాటులోకి రానుంది. పూర్తిగా 365 రోజుల వ్యాలిడిటీతో వచ్చే ఈ వార్షిక ప్లాన్ ద్వారా యూజర్లు రోజూ ఎలాంటి లిమిట్ లేకుండా అపరిమిత డేటాను, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌ను ఎంజాయ్ చేయవచ్చు. దీనితో పాటు రోజుకు 100 ఉచిత ఎస్సెమ్మెస్‌లు కూడా లభిస్తాయి. అయితే, ఈ అన్‌లిమిటెడ్ డేటా ఆఫర్ కేవలం వ్యక్తిగత, నాన్-కమర్షియల్ వినియోగానికి మాత్రమే వర్తిస్తుందని కంపెనీ స్పష్టం చేసింది. అలాగే రోజువారీ పరిమితి ఏమీ లేకపోయినప్పటికీ.. ప్రతి 28 రోజులకు గరిష్ఠంగా 300 జీబీ వరకు మాత్రమే హై-స్పీడ్ డేటా వాడుకునే వీలుంటుంది. ఆ పరిమితి దాటితే ఇంటర్నెట్ వేగం తగ్గుతుంది. ఈ ప్లాన్ ద్వారా రోజుకు సగటున రూ. 12.6 మాత్రమే ఖర్చువుతుంది. ఈ వార్షిక ప్లాన్‌తో పాటే 6 నెలల వ్యాలిడిటీ కోరుకునే వారి కోసం వొడాఫోన్ ఐడియా మరో ప్లాన్‌ను కూడా లాంచ్ చేసింది. రూ. 2,475 ధరతో వచ్చే ఈ ప్రీపెయిడ్ ప్లాన్ ద్వారా 180 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. వార్షిక ప్లాన్ లాగే ఇందులోనూ అపరిమిత డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లతో పాటు అదే డేటా పరిమితి నిబంధనలు వర్తిస్తాయి. దీర్ఘకాలిక ప్లాన్ల కోసం చూసే Vi కస్టమర్లకు ఇవి మంచి ఆప్షన్లుగా మారనున్నాయి.

# స్పోర్ట్స్

## కెప్టెన్ అవుతానని నాకెప్పుడో తెలుసు :శ్రేయస్ అయ్యర్

**ఇంటర్నెట్ డెస్క్:** భారత జట్టు టీ20 కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌ను బీసీసీఐ నియమించిన సంగతి తెలిసిందే. అతడి నాయకత్వంలో ఐర్లాండ్‌తో ఆడిన తొలి సిరీస్‌లోనే భారత్ ఘోర పరాభవాన్ని చవిచూసింది. ఇప్పుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌కు సిద్ధమవుతోంది. నేడు ఇంగ్లండ్‌తో భారత్ తొలి టీ20లో తలపడనుంది. ఈ నేపథ్యంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బీసీసీఐకి ఓ ఇంటర్వ్యూ ఇచ్చాడు. టీ20 జట్టుకు కెప్టెన్సీ చేస్తానని తనకు ముందే తెలుసని వెల్లడించాడు. ఆ నిర్ణయం తనకు ఆశ్చర్యంగా అనిపించలేదని తెలిపాడు. ఏదో ఒక రోజు టీ20 జట్టుకు కెప్టెన్ అవుతానని నేను ముందే భావించాను. గత ఐపీఎల్ సీజన్లలో, భారత్ తరఫున కూడా అద్భుత ప్రదర్శనలే చేశాను. అందుకే ఈ నిర్ణయం నాకు ఆశ్చర్యంగా అనిపించలేదు. చిన్నప్పటి నుంచి భారత జట్టు తరఫున ఆడాలనేది ప్రతి క్రికెటర్ కల. ఇప్పుడు అదే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం అంటే కేక్ ఐసింగ్‌లాంటిది. ఇది నాకు ఎంతో గర్వకారణం. నా కష్టానికి, అభిమానులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల మద్దతుకు దక్కిన ఫలితం ఇది’ అని అయ్యర్ వెల్లడించాడు.

**-ఒత్తిడిలోనే నా ఆట బయటపడుతుంది..**

కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ప్రయాణం ఆశించిన విధంగా ప్రారంభం కాలేదు. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 0-2తో కోల్పోయింది. అయినా తాను ఒత్తిడిని ఆస్వాది స్తానని, సవాళ్లను స్వీక రించేందుకే ఇష్టప డతానని అయ్యర్ స్పష్టం చేశాడు. ‘నేను ఎప్పుడూ సవాళ్లను కోరుకు ంటాను. ఒత్తిడిలోనే అత్యుత్తమ ప్రదర్శన చేయగలను. సవాళ్లను స్వీకరించి జట్టును విజయపథంలో నడిపిం చడమే నా లక్ష్యం’ అని అయ్యర్ తెలిపాడు.



## ట్రేడ్ హీట్.. హార్దిక్ పాండ్య కోసం ఏడు ఫ్రాంచైజీలు పోటీ!




ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య జట్టును వీడనున్నట్లు కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో ఎంఐ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అతడిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆ ఒత్తిడిని తట్టుకోలేకే హార్దిక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమా చారం. అయితే ట్రేడ్ డీల్‌లో భాగంగా అతడిని దక్కించుకు నేందుకు ఏకంగా ఏడు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు మినహా అన్ని ఫ్రాంచైజీలు హార్దిక్‌ను జట్టులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇందులో చెన్నై సూపర్ కింగ్స్ ముందంజలో ఉండగా, కోల్‌కతా నైట్ రైడర్స్ గట్టి పోటీ ఇస్తోందని తెలుస్తోంది. ఈ రేసులో రాజస్థాన్ రాయల్స్ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.హార్దిక్ పాండ్య 2015లో ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసి.. 2021 వరకు ఆ జట్టుకే ప్రాతినిధ్యం వహించాడు. అనంతరం కొత్తగా లీగ్‌లోకి వచ్చిన గుజరాత్ టైటాన్స్ జట్టులోకి తీసుకుని అతడిని కెప్టెన్‌గా నియమించింది. కెప్టెన్‌గా తొలి సీజన్‌లో జీటీకి ట్రోఫీని అందించాడు. రెండు సీజన్ల తర్వాత మళ్లీ ముంబై ఇండియన్స్‌కు తిరిగొచ్చి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అయితే అతడి నాయకత్వంలో ముంబై మూడు సీజన్లలో వరుసగా 10వ, మూడు, తొమ్మిదో స్థానాలతో నిరాశపరిచింది.

**-బెంగళూరుకు మకాం మార్చిన హార్దిక్**

కండరాల గాయం కారణంగా హార్దిక్ పాండ్య ఇంగ్లండ్ పర్యటనకు దూరమైన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో తన కెరీర్‌లో హార్దిక్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నే తన శాశ్వత శిక్షణ కేంద్రంగా మార్చుకోవాలని నిర్ణయిం చినట్లు సమాచారం.

## శ్రీశాంత్‌పై నిషేధం ఎత్తివేసిన కేరళ క్రికెట్ అసోసియేషన్

**ఇంటర్నెట్ డెస్క్:** కేరళ క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారని టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్‌పై మూడేళ్ల నిషేధం పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ నిషేధాన్ని కేసీఏ ఎత్తివేసింది. అతడు బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీశాంత్‌ను హెచ్చరించింది.గతంలో కేసీఏ ప్రతిష్ఠకు భంగం కలిగించే శ్రీశాంత్ వ్యాఖ్యలు చేశాడు. దీంతో అతడిపై కేసీఏ మూడేళ్ల నిషేధం విధించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ శ్రీశాంత్ తిరువనంతపురం మున్సిఫ్ కోర్టును ఆశ్రయించాడు. కానీ కోర్టు అతడి పిటిషన్‌ను కొట్టేసింది. ఆ తర్వాత శ్రీశాంత్ కేసీఏకు అధికారికంగా క్షమాపణ చెప్పాడు. తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చి విచారం వ్యక్తం చేశాడు. దీనిపై కేసీఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో చర్చించి.. అతడి పై నిషేధం ఎత్తివే యాలని నిర్ణయిం చారు. దీంతో కేరళ క్రికెట్ లీగ్ (కేసీఎల్) మూడో సీజన్ లో ఏరీస్ కొల్లం సెయిలర్స్ ఫ్రాంచైజీ సహ యజమానిగా శ్రీశాంత్ కొనసా గేందుకు మార్గం సుగమమైంది





## 'హైలెస్సా'లో శివాజీ పాత్ర రివీల్..
## విలన్‌గా 'లైలం బాబు' లుక్ విడుదల

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'హైలెస్సా' సినిమా నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. నటుడు శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. సినిమాలో ఆయన పాత్ర పేరును కూడా వెల్లడించింది. ఈ చిత్రంలో శివాజీ 'లైలం బాబు' అనే శక్తిమంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. 'ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో త్వరలో పెద్ద తెరపై కనిపిస్తారు' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ వజ్ర వారాహి సినిమాస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఏ నోబడీ' చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న శివాజీ, ఈ సినిమాలోనూ మరోసారి ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. దర్శకుడు ప్రసన్న కుమార్ కోటకు ఇది తొలి చిత్రం. గతేడాది సెప్టెంబర్‌లో సంప్రదాయ పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది సుడిగాలి సుధీర్‌కు హీరోగా ఐదో సినిమా. ఇప్పటికే హీరోయిన్ నక్షా శరణ్ పోషిస్తున్న 'జెస్సీ' పాత్రను కూడా చిత్రబృందం పరిచయం చేసింది. నటాషా సింగ్, నక్షా శరణ్ కథానాయికలుగా నటిస్తుండగా, కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బేవర దుహిత శరణ్య కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వ్యవసాయ కుటుంబాల్లో తరచూ వినిపించే స్థానిక పలుకుబడి నుంచే 'హైలెస్సా' అనే టైటిల్‌ను తీసుకున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలు, త్యాగం, సంఘర్షణ వంటి అంశాలను ప్రతిబింబిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్, రచయితగా చింతా శ్రీనివాస్ పని చేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.

# యశ్ 'టాక్సిక్' నుంచి పవర్‌ఫుల్ గ్లింప్స్
# ఇది పెద్దలకు మాత్రమే!

-లేడీస్ & లేడీస్' పేరుతో మహిళా పాత్రల పరిచయం
-నయనతార, కియారా, హ్యూమా ఖురేషి వంటి భారీ తారాగణం
-పవర్‌ఫుల్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న హీరోయిన్లు
-ఆగస్ట్ 26న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల

రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. ఈ సినిమా నుంచి తాజాగా ఓ ఆసక్తికరమైన గ్లింప్స్ వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల చేసింది. 'లేడీస్ & లేడీస్' పేరుతో రిలీజ్ చేసిన ఈ వీడియో, సినిమాలోని మహిళా పాత్రలను ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ వీడియో సినిమాలోని డార్క్, స్టైలిష్ ప్రపంచాన్ని ఆవిష్కరించింది. పవర్, మిస్టరీ, యాటిట్యూడ్‌తో నిండిన ఈ గ్లింప్స్‌లో హీరోయిన్ల లుక్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా, "పిల్లలు దూరంగా ఉండండి.. తల్లిదండ్రులు మీ పిల్లలను దూరంగా ఉంచండి.. తాతయ్యలు, మీ మనవళ్లను దూరంగా ఉంచండి.. ముత్తాతలు, మీ సొంత రిస్క్‌తో చూడండి" అంటూ వీడియో మొదట్లోనే ఇచ్చిన హెచ్చరిక, సినిమా ఎంత బోల్డ్‌గా, వైల్డ్‌గా ఉండబోతుందో స్పష్టం చేసింది. ఈ వీడియోలో కనిపించిన నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి తమ ప్రజెన్స్‌తో ప్రతి ఫ్రేమ్‌ను డామినేట్ చేశారు. నయనతార ఎంతో తీవ్రమైన, దృఢమైన పాత్రలో కనిపిస్తుండగా, కియారా అద్వానీ ఆకర్షణీయమైన, విషాదభరితమైన ఎనర్జీతో ఆకట్టుకుంది. అలాగే, తారా సుతారియా ఉల్లాసంగా, రుక్మిణి వసంత్ తీవ్రమైన లుక్‌లో, హ్యూమా ఖురేషి ఆకర్షణీయమైన స్టీలీ గ్లింప్స్‌తో తమ పాత్రల తీరును తెలియజేశారు. దీనికి తోడు ఓ మహిళ చెప్పే వాయిస్ ఓవర్ వీడియోకి మరింత మిస్టరీని జోడించింది. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అనంతరం హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రం ఆగస్ట్ 26న ప్రపంచవ్యాప్తంగా



థియేటర్లలోకి రానుంది.

## షూటింగ్ చేస్తూ ఎంబీబీఎస్ పరీక్షలు రాశా: శ్రీలీల

-ఎంబీబీఎస్ చదువే తన తొలి ప్రాధాన్యమన్న నటి
-డాక్టర్ కావడం చిన్ననాటి కల అని చెప్పిన హీరోయిన్
-'వైరల్ వయ్యారి' అనుభవాన్ని పంచుకున్న శ్రీలీల
-ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీ బిజీ

నటి శ్రీలీల తన సినీ కెరీర్‌తో పాటు వైద్య విద్యను ఎలా కొనసాగించిందో వెల్లడించింది. 'డాక్టర్స్ డే' సందర్భంగా మాట్లాడుతూ 'వైరల్ వయ్యారి' పాట చిత్రీకరణ జరుగుతున్న సమయంలో కూడా ఎంబీబీఎస్ పరీక్షలకు ప్రాధాన్యం ఇచ్చానని తెలిపింది."డాక్టర్ కావడం నా చిన్ననాటి కల. అదే నా అతిపెద్ద అభిరుచి. 'వైరల్ వయ్యారి' షూటింగ్ జరుగుతున్న సమయంలో కూడా నా ఎంబీబీఎస్ పరీక్షలకే మొదటి ప్రాధాన్యం ఇచ్చాను. షూటింగ్ పూర్తయ్యాక వెంటనే ప్రాక్టికల్స్‌కు వెళ్లేదాన్ని. మధ్యలో విరామం దొరికితే మళ్లీ సెట్స్‌కు వచ్చి షూటింగ్‌లో పాల్గొనేదాన్ని. ఇది అంత సులభం కాదు. కానీ వైద్య విద్య నాకు ఎంతో విలువైనది" అని శ్రీలీల చెప్పింది.'వైరల్ వయ్యారి' పాట 'జూనియర్' సినిమాలోనిది. ఈ చిత్రంలో కీరిటి రెడ్డి హీరోగా నటించగా, దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సాయి కొర్రపాటి నిర్మించారు. ప్రస్తుతం శ్రీలీల పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్', తమిళ చిత్రం 'పరాశక్తి', అలాగే అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ హిందీ రొమాంటిక్ మ్యూజికల్ చిత్రంలో నటిస్తోంది.






## 'కొత్త కొత్తగా' (ఈటీవీ విన్) మూవీ రివ్యూ!

ప్రేమకథలను యూత్ ఎప్పుడూ ఆహ్వానిస్తూనే ఉంటుంది .. ఆదరిస్తూనే ఉంటుంది. అందువల్లనే లవ్ స్టోరీస్ ఎక్కువగా థియేటర్స్ కి వస్తుంటాయి. యూత్ ఆశించే ఫీల్ వర్కౌట్ అయితే ఆ సినిమా హిట్ దిశగా పరుగులు తీస్తుందనే నిజాన్ని గతంలో వచ్చిన సినిమాలు నిరూపించాయి. అలాంటి ఒక లవ్ స్టోరీగా వచ్చిన సినిమానే 'కొత్త కొత్తగా'. 2022లో విడుదలైన ఈ సినిమా, జూన్ 25వ తేదీ నుంచి 'ఈటీవీ విన్' లో స్ట్రీమింగ్ అవుతోంది. అజయ్ - వీర్తి జంటగా నటించిన ఈ సినిమాకి, హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వం వహించాడు. రాజీ (వీర్తి) శ్రీమంతుల కుటుంబానికి చెందిన అమ్మాయి. తల్లి .. తండ్రి అన్నావదినలు ఇదే ఆమె కుటుంబం. అన్నయ్య 'కేశవ' జీవితంలోకి భార్యగా సత్య అడుగుపెడుతుంది. కేశవ అంటే సత్యతో పాటు రాజీకి కూడా భయమే. రాజీ తన స్నేహితురాలు సౌమ్యతో పాటు ఇంజనీరింగ్ కాలేజ్ లో చేరుతుంది. అదే కాలేజ్ లో ఆమెకి సీనియర్ గా సిద్ధూ (అజయ్ అమన్) ఉంటాడు. అతను రాజీని చూసిన మరుక్షణమే మనసు పారేసుకుంటాడు. అయితే తన మనసులోని ప్రేమను ఆమెకి చెప్పలేకపోతుంటాడు. గతంలో జరిగిన ఒక సంఘటన కారణంగానే రాజీ జెంట్స్ కి దూరంగా ఉంటుందనే విషయాన్ని సిద్ధూ తెలుసు కుంటాడు. రాజీకి ఎమోషన్స్ లేవనీ ఆమె ఒక మరమనిషి అనీ ఆమెను ప్రేమించడం మానుకోమని సిద్ధూకి ఫ్రెండ్స్ చెబుతుంటారు. కానీ అతను మాత్రం తన ప్రాణాలన్నీ ఆమెపైనే పెట్టుకుంటాడు. ఈ నేపథ్యంలోనే సత్య ఇంటికి వచ్చిన ఆమె తమ్ముడు రామ్, అక్కడ రాజీని చూస్తాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. సత్య తన అత్తమామల ద్వారా రాజీని కూడా ఒప్పిస్తుంది. తనని రాజీ అర్థం చేసుకుంటుందని భావించిన సిద్ధూ, ఆమెకి ఎంగేజ్ మెంట్ జరిగిందని తెలుసుకుని సూసైడ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు. అతను చేసిన ఆ పని వలన అతని తండ్రి హాస్పిటల్ పాలవుతాడు. సిద్ధూ తనని ప్రేమించాడనే సంగతి ఈ సమయంలోనే రాజీకి తెలుస్తుంది. అప్పుడు ఆమె ఏం చేస్తుంది? ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? రాజీ - సిద్ధూ ఒకటవుతారా లేదా? అనేది మిగతా కథ. 'ప్రేమించడమే కాదు .. ఆ ప్రేమను వ్యక్తం చేయడం ముఖ్యం. సరదాగా తిరగడమే కాదు, ఎదుటి వ్యక్తిలోని ప్రేమను అర్థం చేసుకోవడం ముఖ్యం' అనే పాయింట్ చుట్టూ తిరిగే కథ ఇది. ఇంజనీరింగ్ కాలేజ్ నేపథ్యంలో నడిచే ఈ ప్రేమకథ, ఆ తరువాత ఫ్యామిలీ ఎమోషన్స్ ను టచ్ చేస్తూ ముందుకు వెళుతుంది. అటు లవ్ .. ఇటు ఫ్యామిలీ ఎమోషన్స్ ను అన్ని వైపుల నుంచి పట్టుగా అల్లుకున్నారా అంటే, లేదనే చెప్పాలి. ప్రేమ అనేది మాటలతో వ్యక్తం చేయవలసిన అవసరం లేదు. ఎదుటివ్యక్తి చూపిస్తున్న కేర్ లోనే ఆ విషయం అర్థమైపోతుంటుంది. కానీ ఈ సినిమాలో హీరో ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా ఆమె పెద్దగా స్పందించదు. ఆ తరువాత ఒకానొక సందర్భంలో ఆమెకి ఆ సంగతి తెలుస్తుంది. అయితే అది ప్రేమ అనే విషయం తెలుసుకోలేక పోవడానికీగానీ .. ఆ తరువాత తెలుసుకోవడానికి గాని బలమైన కారణమంటూ ఏమీ కనిపించదు.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.